
## మానికేశ్వర్ నగర్ లో ఘనంగా మే డే వేడుకలు




**దశ, ఓయూ :** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ అసెంబ్లీ ఇన్చార్జ్ ఆదం సంతోష్ నేతృత్వంలో శుక్రవారం మాణికేశ్వరి నగర్ కార్మిక సంఘం, ఆటో యూనియన్ అధ్యక్షులు వరికుప్పల వెంకటయ్య ఆధ్వర్యంలో ఆటో స్టాండ్ వద్ద మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రధాన కార్యదర్శి గండికోట కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న తమ సమస్యల ను గండికోట కుమార్ దృష్టికి తీసుకొచ్చారు. దానికి సానుకూలంగా స్పందించిన నేత గండికోట కుమార్ త్వరలోనే వారి సమస్యలు పరిష్కరించే విధంగా రూపు కల్పన చేస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు వేముల గణేష్, గండికోట కిరణ్, ఆటో యూనియన్ సభ్యులు, పెయింటింగ్ యూనియన్ సభ్యులు, కార్మిక సంఘాల సభ్యులు మరియు మాణికేశ్వరి నగర్ వాసులు పాల్గొన్నారు.

## ఓయూలో బుద్ధ పీస్ వాక్..




**దశ, ఓయూ:** బుద్ధ జయంతిని పురస్కరించుకొని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్ కాలేజ్ వద్ద బుద్ధ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ముందు బిఎస్ఎన్ఎల్ జేటి ఓ, మారథాన్ రన్నర్ చినపాక స్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎక్సైజ్ సీఐ కూసపాటి భరత్ భూషణ్, నెఫ్రాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ పి హరి ప్రసాద్, న్యూరో సర్జన్ డాక్టర్ ఎన్ ప్రతాప్ కుమార్, ప్రొఫెసర్ బి శంకర్ హాజరై బుద్ధుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఆర్ట్స్ కాలేజ్ నుండి ఎన్సిసి గేట్ వరకు బుద్ధ పీస్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుద్ధుడు సూచించిన మార్గంలో నడుస్తూ శాంతిని అందిపుచ్చుకొని ముందుకు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విన్ని కన్స్ట్రక్షన్స్ బిల్డర్ సైదులు, ప్రేమ్ కుమార్,వెల్పుల సంజయ్, శాగంటి రాజేష్,తాళ్ల అజయ్,రవి నాయక్,ఉదయ్,యుగందర్, రమణ,నందు,శివ ప్రసాద్ తోపాటు విద్యార్థులు స్కాలర్స్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్మికులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**దశ సూర్యాపేట ప్రతినిధి :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సూర్యాపేట కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్ లో శుక్రవారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించబడినట్లు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎస్. మానస తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికుల కృషిని కొనియాడుతూ, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కార్మికులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, ఇండస్ట్రియల్ యజమానులకు, విద్యార్థులకు కలెక్టర్ షీల్డ్ లు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా కార్మికుల హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి జానీ పాషా, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రిన్సిపాల్ శ్రీరాములు, వివిధ శాఖల అధికారులు, కార్మిక నాయకులు, పరిశ్రమల యాజమాన్యాలు, కార్మికులు ఇతరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీలో అశాస్త్రీయంగా పెంచిన ఫీజులను వెంటనే ఉపసంహరించుకోవాలి: ఏబీవీపీ

**దశ, ఓయూ:** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ అనుబంధ కళాశాలల్లో యూజీ (UG) కోర్సుల ఫీజులను భారీగా పెంచుతూ యూనివర్సిటీ తాజా ఉత్తర్వులను అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ABVP) తీవ్రంగా ఖండిస్తోందని ABVP OU కార్యదర్శి గూడూరు మొక్షిత్ తెలిపారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసేలా ఉన్న ఈ ఫీజుల పెంపు నిర్ణయం అత్యంత దుర్మార్గమైనదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ విడుదల చేసిన సర్క్యులర్ ప్రకారం ప్రతి సంవత్సరం 10% ఫీజులు పెంచే అశాస్త్రీయ విధానాన్ని అమలు చేస్తూ, 202627 విద్యాసంవత్సరానికి కూడా ఫీజులను పెంచడం సిగ్గుచేటని విమర్శించారు.

ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల విడుదలలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని, మరోవైపు కార్పొరేట్ కళాశాలల అధిక ఫీజులను భరించలేక యూనివర్సిటీలకు వచ్చే పేద విద్యార్థులపై ఇప్పుడు యూనివర్సిటీ అధికారులు కూడా అదనపు భారం మోపుతున్నారని మండిపడ్డారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, సరైన వసతులు కల్పించడంపై దృష్టి పెట్టకుండా కేవలం ఫీజుల పెంపుపైనే అధికారులు ఆసక్తి చూపుతున్నారని



ఆరోపించారు.ప్రతి ఏడాది 10% ఫీజులు ఏ ప్రాతిపదికన పెంచుతున్నారో పాలక మండలి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యను వ్యాపార వస్తువుగా మార్చడం విద్యార్థి లోకాన్ని మోసం చేయడమేనని పేర్కొన్నారు. కళాశాలల్లో కనీస వసతులు లేకపోవడం, ప్రయోగశాలల్లో సరిపడా పరికరాలు లేకపోవడం, లైబ్రరీల్లో అవసరమైన పుస్తకాలు అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలు కొనసాగుతున్నప్పటికీ "స్పెషల్ ఫీజు" పేరుతో వేల రూపాయలు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, అధ్యాపక పోస్టులను భర్తీ చేయడంలో విఫలమైన వైస్ ఛాన్సలర్ (VC), ఫీజుల పెంపుపై మాత్రం ప్రత్యేక శ్రద్ధ చూపడం ఆయన అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. రెగ్యులర్ కోర్సులతో పోలిస్తే సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల ఫీజులు ఆకాశాన్నంటుతున్నాయని, ముఖ్యంగా B.Sc. వంటి కోర్సులకు సెల్ఫ్ ఫైనాన్స్ కింద రూ.59,000కు పైగా వసూలు చేయడం దారుణమని అన్నారు. అడ్మినిస్ట్రేషన్ ఫీజులు, స్పెషల్ ఫీజులు, కంప్యూటర్ ఫీజుల పేరుతో సామాన్య విద్యార్థులపై అదనపు భారం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే ఈ పెంచిన ఫీజులను రద్దు చేసి, విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా ఫీజు నిర్మాణాన్ని పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యూనివర్సిటీ పరిపాలన భవనాన్ని ముట్టడించడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. విద్యాసంస్థలను వ్యాపార కేంద్రాలుగా మార్చే ప్రయత్నాలను విద్యార్థి లోకం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని ABVP స్పష్టం చేస్తోందని ABVP OU కార్యదర్శి మొక్షిత్ హెచ్చరించారు.



## కాంగ్రెస్ పార్టీ కార్మికలకు అండగా వుంటుంది

❖ మేడే వేడుకల్లో ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ కార్మికులకు అండగా ఉంటుందని కార్మికుల సమస్యలపై నిరంతరము కాంగ్రెస్ పార్టీ అనుబంద సంఘం ఎఐటియుసి ఆద్వర్యంలో పోరాటం చేస్తామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య అన్నారు. మే డే సందర్భంగా శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని జమ్మిగడ్డ లో గల విద్యుత్ కార్యాలయం వద్ద ఎఐటియుసి ఆధ్వర్యంలో జరిగిన మేడే ఉత్సవాల్లో పాల్గొని వారు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్మాణం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో అనుబంద సంఘాలకు ప్రత్యేకంగా కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని, అలాగే ఏఐటియుసికికూడాకార్యాలయముఏర్పాటుచేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫివుల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, జిల్లా యూత్ కాంగ్రెస్ అద్యక్షులు ఎలిమినేటి అభినయ్, నాయకులు చింతమల్ల రమేష్, అబ్దుల్ రహీం, వీరన్న నాయక్, బైరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

❖ మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

**దశ, పెద్ద అంబర్ పేట :** కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై పోరాడాలని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. మే డే సందర్భంగా మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్, నాగోల్ సర్కిల్ ఆఫీస్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. పెద్ద అంబర్ పేట్ నాగోల్ సర్కిల్ ఆఫీస్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ... కార్మికులు రక్తం చిందించి సాధించుకున్న 8 గంటల పని దినాన్ని.. బీజేపీ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను తొలగించి.. 4 లేబర్ కోర్టులను తీసుకొచ్చి కార్మిలను రోడ్డున పడేలా చేసిందన్నారు. 12 గంటల పనిదినాలు తీసుకొచ్చి కార్పొరేట్ కంపెనీలకు వత్తాసు పలుకుతుందని దుయ్యబట్టారు. కార్మికులు లేనిది ప్రపంచమే ఆయన అన్నారు. అబ్దుల్లాపూర్



మెట్ మండల పరిధి అనాజ్ పూర్, బాటసింగారం, జాపర్ గూడ, లాస్కర్ గూడ కవాడిపల్లి గ్రామాలలో సీఐటీయూ, సీపీఎం జండాలు ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ, శివ శివకుమార్, బల్ రాజు, ముత్యాలు, వెంకటేష్, విష్ణు, జంగయ్య, మైసయ్య, నర్సింహా, నరేష్, జగన్, మహిపాల్, జ్యోతి, వందల సంఖలో కార్మికులు పాల్గొన్నారు.

## ఏకో పార్క్ కు వ్యతిరేకంగా బండ రావిరాల గ్రామ సభ తీర్మానం

❖ సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ అధ్యక్షతన సమావేశం

**దశ, అబ్దుల్లాపూర్ మెట్ :** ఏకో పార్క్(డంపింగ్ యార్డ్) కు వ్యతిరేకంగా బండ రావిరాల గ్రామసభ ఏకగ్రీవ నిర్మాణం చేసింది. సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. గ్రామ రెవెన్యూ పరిధి సర్వేనెంబర్ 268లో 494 ఎకరాలలో ఏకో పార్క్ (డంపింగ్ యార్డ్)ను ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఏకో పార్క్(డంపింగ్ యార్డ్) కు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాజెక్ట్ వల్ల గ్రామ ప్రజలకు కలిగే ఇబ్బందులను వివరించినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అడ్డుపడే ఏ నిర్ణయాన్నైనా పార్టీలకు అతీతంగా మనమంతా కలిసి వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఏకో పార్క్(డంపింగ్ యార్డు) ప్రతిపాదనకు వ్యతిరేకంగా గ్రామసభ లో ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఏకో



పార్క్ ఏర్పాటు తక్షణమే విరమించుకోకపోతే ఎలాంటి పోరాటానికైనా సిద్ధమేనని గ్రామ ప్రజలు ముక్తకంఠంగా హెచ్చరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దూస శంకర్, వార్డు సభ్యులు నేమురగోముల మహేష్, కోదాస్ మణెమ్మ, కన్నె భరత్,ఎడవెల్లి సుష్మిత రమేష్, ఏర్పుల హరికృష్ణ, కందికంటి అనూష ప్రవీణ్, కొత్త అరుణ్ కుమార్,కంది కంటి నర్సింగ్ రావు, గ్రామ నాయకులు మొలుగు అర్జున్, గుండ్ల సతీష్, గ్రామ ప్రజలు ,యువజన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



**దశ సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య



**దశ సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ లైట్- వైట్ మోటార్ వెకిల్స్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య



**దశ సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట పట్టణంలోని విటి రోడ్ లో మధు ట్రావెల్స్ ఓనర్స్&డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరించిన ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య.



**దశ సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట పట్టణంలోని హై టెక్ బస్ స్టాండ్ లైట్ మోటార్ వెకిల్స్, డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరించిన ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య.



**దశ సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ ఆర్టీసీ INTUC యూనియన్ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరించి, ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గానికి పాలాభిషేకం నిర్వహించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి., డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య.

# డిప్యూటీ కమిషనర్ సింగిరెడ్డి రవీందర్ రెడ్డికి ఘన వీడ్కోలు

❖ పెద్ద అంబర్పేట నుంచి గ్రేటర్ మల్కాజిగిరి వరకు ప్రజాసేవలో ప్రత్యేక ముద్ర

**దశ, పెద్ద అంబర్ పేట :** పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించి ప్రజలకు చేరువైన పరిపాలన అందించిన సింగిరెడ్డి రవీందర్ రెడ్డి, అనంతరం గ్రేటర్ మల్కాజిగిరి పరిధిలో విలీనమైన తర్వాత డిప్యూటీ కమిషనర్‌గా సేవలు అందిస్తూ తన ప్రత్యేకతను చాటుకున్నారు. శుక్రవారం ఆయన పదవీ విరమణ చేయడంతో పెద్ద అంబర్పేటలోని ఆధ్యా కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై రవీందర్ రెడ్డి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా తన సేవా ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ రవీందర్ రెడ్డి భావోద్వేగంగా






మాట్లాడారు. ప్రజల సహకారం, సిబ్బంది సమన్వయం, ప్రజాప్రతినిధుల సూచనలతోనే తాను ప్రతి బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించగలిగానని పేర్కొన్నారు. పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ ప్రారంభ దశ నుంచి అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ, ప్రజల సమస్యల పరిష్కారమే తన విధిగా భావించానన్నారు. మున్సిపాలిటీ గ్రేటర్ మల్కాజిగిరిలో విలీనం అయిన తరువాత డిప్యూటీ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండే అధికారిగా ఆయనకు మంచి పేరు వచ్చిందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి దంపతులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛాలు అందజేస్తూ వారి సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో మాట్లాడిన పలువురు అధికారులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు రవీందర్ రెడ్డి నిజాయితీ, క్రమశిక్షణ, పరిపాలనా నైపుణ్యం, ప్రజల పట్ల చూపిన మమకారం ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు.

మున్సిపాలిటీతో పాటు ఎం ఎం సి పరిధిలో ఆయన అందించిన సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి తన అనుభవంతో మార్గనిర్దేశనం చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవితం కొనసాగించాలని ఆకాంక్షిస్తూ పలువురు అభినందనలు తెలిపారు. ఈ వీడ్కోలు సభ ఆప్యాయత, అభిమానం, గౌరవానికి నిదర్శనంగా నిలిచింది. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న అందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..
శనివారం
02-05-2026

ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఖమ్మం వైరా | సత్తుపల్లి | పాలేరు | మధిర
భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెం | ఇల్లందు | పినపాక | భద్రాచలం | అశ్వరావుపేట

WWW.DASHANEWS.COM




# రైతు సంక్షేమమే BRS ధ్యేయం



మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



BRS పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

- గ్రామాల్లో రైతులు అరిగోస పడుతున్నారు
- ప్రజాపాలన పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, BRS పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు రేగా కాంతారావు



**దశ, భద్రాచలం**: రైతు సంక్షేమం ధ్యేయంగా BRS పార్టీ పని చేస్తుందని మాజీ మంత్రి, BRS పార్టీ రాష్ట్ర నాయకులు పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం భద్రాచలం నియోజకవర్గం దుమ్ముగూడెంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రజలకు సంక్షేమం అందించేందుకు పని చేశారన్నారు. రైతుల బాగుకోసం ప్రతినిమిషం కేసీఆర్ ఆలోచన చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మాయమాటలు చెప్పి నట్టేట ముంచారన్నారు. ప్రజాపాలన పేరుతో అన్ని వర్గాల ప్రజలను వంచించారన్నారు. అనంతరం BRS పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో 420 హామీలు ఇచ్చి ప్రభుత్వ ఏర్పాటు అనంతరం ఆ హామీల ఊసే మర్చిపోయిందన్నారు. పినపాక, భద్రాచలం నియోజకవర్గాలలో రైతులకు ఉపయోగపడే విధంగా చెక్‌డ్యాంలు నిర్మించామన్నారు. రైతులకు రైతుబంధు, రైతు భీమా పథకాలు అమలు కేవలం రైతుల కోసమే కేసీఆర్ ప్రవేశపెట్టారన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో BRS పార్టీ బలంగా ఉందన్నారు. భవిష్యత్‌లో జరగబోయే ఎన్నికల్లో BRS పార్టీకి ప్రజలు పట్టం కడతారన్నారు.

ఈ కార్యక్రమంలో BRS పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు మానె రామకృష్ణ, రావులపల్లి రాంప్రసాద్, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు కణితి, కార్యదర్శి జానీ, అన్ని మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం



**దశ, మణుగూరు:** మణుగూరు పట్టణంలో మేడే సందర్భంగా బొగ్గు ముఠా కార్మికుల కార్యాలయం ఎదుట పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంకషేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్మికులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బొగ్గు ముఠా కార్మికుల సంఘ నాయకులు, కార్యవర్గం, ప్రతినిధులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోరాటాలు కార్మికుల హక్కు



- న్యాయమైన డిమాండ్లను సాధించుకోవడం కార్మికులకు అవసరం...
- మణుగూరు జడ్జి కంబపు సూరిరెడ్డి.

**దశ, మణుగూరు:** మణుగూరు పట్టణంలో మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్మికుల అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా మణుగూరు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కంభపు సూర్ రెడ్డి పాల్గొన్నారు. కార్మికులకు రోజుకి 8 గంటల పని కార్మికుల ప్రాథమిక హక్కుని, కార్మికుల శ్రమకు తగిన సరిపడ కనీస వేతనాలు కోసం పోరాడి సాధించుకోవాలన్నారు, న్యాయం జరగకపోతే కోర్టును సంప్రదించవచ్చని జడ్జి కంబపు సూరిరెడ్డి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మణుగూరు బార్ అసోయేషన్ కార్యదర్శి వీర మధుసూదన్, అంకం సర్వేశ్వరరావు, నిమ్మనుగోటి సావిత్రి, కందిమల్ల నరసింహారావు, కుర్మా విజయ్, వెంకటరత్నం, రామ్ మోహన్ రావు, పోశం భాస్కర్, నాగార్జున రెడ్డి , వాసవి, వాగబోయిన రమేష్, కోర్టు సిబ్బంది అయినా రవీందర్, వెంకటేశ్వర్లు , కోర్టు కానిస్టేబుల్ బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.



## మేడే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో ప్రదర్శన

**దశ, మణుగూరు:** మేడే సందర్ సందర్భంగా సీఐటీయు మణుగూరు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మణుగూరు పట్టణంలో కార్మికులతో కలిసి భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయు రాష్ట్ర అధ్యక్షులు మందా నరసింహారావు మాట్లాడుతూ కార్మికుల జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాట మాడుతున్నాయన్నారు. కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలు కష్టానికి తగిన విధంగా చెల్లంచడం లేద్నానరు. కార్మిక చట్టాలు అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు అన్నవరపు కనకయ్య, సత్రపల్లి సాంబశివరావు, నెల్లూరి నాగేశ్వరరావు, మణుగూరు సీఐటీయ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి



- కార్మికుల పక్షపాతి మాజీ సీఎం కేసీఆర్
- మాజీ మంత్రి పువ్వాడ అజయ్

**దశ, ఖమ్మం :** ఖమ్మం రైతు బజార్ ఆటో అడ్డా నందు మేడే సందర్భంగా BRTU నాయకులు పాషా,సత్తార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన BRTU జెండాను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ గారు మాట్లాడుతూ కార్మిక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో కష్టపడి అన్ని దేశాలలో లక్షలాదిగా కార్మికులు ఉద్యమాలు చేసి సాధించుకున్నది మేడే అని తెలిపారు. అనేక రంగాల్లో కార్మికులు తన చమటను చిందించి పని చేస్తున్నారని దేశం,రాష్ట్ర, మానవ ప్రగతికి కార్మికులు ఎంత ముఖ్యమని కార్మికులు పనిచేయటం ఆపేస్తే మొత్తం ప్రపంచం స్తంభిస్తుందని అన్నారు. కార్మికుల త్యాగాలు, వాళ్ళ కష్టాన్ని యావత్ సమాజం గుర్తించాల్సిన అవసరం ఉంది..బీఆర్ఎస్ హయాంలో కెసిఆర్ పదేళ్ల పాలనలో కార్మికులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు కు శ్రీకారం చుట్టారు.కార్మికుల వెల్ఫేర్ బోర్డు ద్వారా అనేక విధాలుగా ఆదుకున్నామన్నారు. కార్మికుడు పొరపాటున చనిపోతే, గాయపడితే పిల్లల చదువు, పెళ్లిళ్లకి ఆ వెల్ఫేర్ బోర్డు ద్వారా సహాయం అందించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో శ్రామికులు, కష్టజీవుల కష్టాలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు పేదవాళ్ల గురించి పట్టించుకునే ప్రభుత్వం కాదు అని ఏద్దేవా చేశారు. కార్మికుల పక్షాన నిలవాల్సిన అవసరం ఉంది కార్మికుల పక్షాన అండగా ఉండేందుకు బీఆర్టియు సిద్ధంగా ఉండాలి. బీఆర్టియు పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాలు నిర్వహించాలి కార్మికులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా ఉంటుంది అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో BRS పార్టీ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్మిక సంఘం నాయకులు, BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ వితరణ




**దశ, మణుగూరు**: మణుగూరు మండలం కొండాయిగూడెం ప్రాంతానికి చెందిన సంతపురి సత్యం (58) సంవత్సరాలు వడదెబ్బతో శుక్రవారం మరణించారు. వీరిది నిరుపేద కుటుంబం ఇది తెలిసి మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ స్పందించి ట్రస్ట్ ద్వారా సత్యం కుటుంబ సభ్యులకు రూ.3 వేలు రూపాయలు దహన సంస్కరాల కోసం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ కోశాధికారి రంగా శ్రీనివాస్ రావు, అంబులెన్స్ డ్రైవర్ ప్రదీప్, ట్రస్ట్ సభ్యులు P జగన్ మోహన్, చిందుకూరి రామారావు, ఎడారి రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా మేడే వేడుకలు

**దశ, పినపాక:** మండల పరిధిలోని ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్ లో సీపీఐ కార్యాలయం వద్ద బుధవారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి తోగోటి కుమార్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి కార్మికుల పక్షాన ఏఐటీయూసీ, సీపీఐ పార్టీ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు గడ్డం మనోహారాచారి, పద్మనాభరాజు, పత్తిపాటి నాగేశ్వరరావు, వెంకన్న, కప్పా వెంకటేశ్వర్లు, కారం రమేష్, పసుపులేటి విజయలక్ష్మి హనిమిరెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సారపాక ఐటిసి కార్మికుల నీరహార దీక్షకు BRS మద్దతు



**దశ, బూర్గంపాడ్:** సారపాక ఐటీసీ కార్మికులు గత 39 రోజులుగా చేస్తున్న నిరాహార దీక్షకు BRS పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, BRS పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావులు శుక్రవారం మద్దతు తెలిపారు. దీక్ష జరుగుతున్న ప్రాంతానికి చేరుకొని కార్మికులకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్మికుల డిమాండ్లు ఐటీసీ యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పక్షాన BRS పార్టీ పోరాటం చేస్తుందని, కార్మికులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు సానికొమ్ము శంకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, బూర్గంపాడ్ మాజీ జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా ఎస్. నిత్యానంద్

- శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన డీసీ





**దశ, అబ్దుల్లాపూర్ మెట్ :** మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ నాగోల్ సర్కిల్ 11 డిప్యూటీ కమిషనర్ గా ఎస్ నిత్యానంద్ నియమితులయ్యారు. శుక్రవారం పెద్ద అంబర్ పేట్ సర్కిల్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. గతంలో నిత్యానంద్ నాచారం డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. నాగోల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్ రవీందర్ రెడ్డి పదవి కాలం గురువారం తో ముగిసింది. దీంతో నాగోల్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ గా నిత్యానంద్ ను నియమించారు. అనంతరం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహ (ఐఏఎస్)ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు.